# జీవితం ఒక వరం

## వేమకోటి సీతారామశాస్త్రి



రైలు వేగం పుంజుకుని బయల్దేరింది.

ఫస్టుక్లాసు కుపేలో మెత్తటి పరుపుల మీద కూర్చున్న కరుణ కిటికీలోనుండి బయట ప్రకృతిని చూస్తున్నది. పచ్చని పొలాలు, ముండ్ల కంపలు, వంకలు, వాగులు, బండరాళ్ళు, చిరుకొండలు, తంపరనేలలు యివన్నీ దాటుకుంటూ జీవితంలా సాగిపోతోంది రైలుబండి.

"ఎక్స్క్యూజ్ మీ—"

తలెత్తి చూసింది కరుణ. నడి వయస్కుడు మాసిన గెడ్డంతో చిన్న సంచీతో, మాసిన బట్టలతో కొంచెం వణుకుతున్నాడు. అతని కళ్లు ఎర్రగా వున్నాయి.

"రైలు కదూల్తుంటే యెక్కేసాను. పక్క స్టేషనులో దిగిపోతాను. ఒంట్లో కొంచెం జ్వరంగా వుంది. కాస్త యిక్కడ కూర్చుంటాను," అన్నాడు కొంచెంగా దగ్గుతూ.

కుపేలో కరుణ వొకర్తే వుంది.

హెచ్చరిస్తూ.

కారు కదిలింది. కంకర రోడ్డేమో కొంచెం అటూ, యిటూ వూగుతూ, కారు మెల్లగా కదుల్తోంది.

"మీ వూరె దుకు—"

"నాకే తెలియదు నీకేం చెప్పగలను. అయినా ఎక్కడో ఒకచోట బ్రతకాలి కదా—ఆ యెంతకాల మిలా—"

"తెగిపోయిన గాలిపటంలా తిరుగుతావు— అంటానంటావు యింతేనా" యిద్దరికీ చిన్నతనం జ్ఞాపకం వచ్చింది. దేవాలయం, బొగడచెట్టు, బొగడ పూలు యేరుకోవటం చిన్నప్పుడు గూడా రామం సగం ప్రశ్నలోనే చమత్కారంగా సమాధానం చెప్పేవాడు.

"అత్తయ్యగారు యెలా పోయారు."

"నా గురించి బెంగ పెట్టుకుని పోయింది. నవమాసాలు మోసి కని తండ్రి దరిద్రంతో విడిచి పెట్టి చనిపోతే నా చదువుకోసం నీళ్ళబిందెలు మోసి, అహోరాత్రులు శ్రమించి నా కోసం మదనపడిన తల్లి చనిపోతే యేడవని వాడు కెక్కడయినా వుంటాడా? గుర్తుగా నేను వున్నాను"

"అది బాబూ— అని ఆఖరు శ్వాస విడిస్తే నేను సంతోషించాను. యెందుకో తెలుసా? నాకు జీవితంలో యింకెవరూ యేమీ కోరే మనుషులూ, శాసించే తుడుచుకున్నాడు.

దూరంగా వూరి లైట్లు వెలుగుతూ మెరుస్తున్నాయి. కారు తారురోడ్డు యెక్కింది.

"నే నెవర్నని చెబుతావు కరుణా.." అన్నాడు గాద్గదికంగా తేరుకుని

కరుణ నిరుత్తరురాలైంది. అవును యెవరని చెప్పాలి? ప్రశ్న—ఆమె మనస్సులో వుదయించింది.

లంకంత మేడ. చుట్టూ ప్రహరీ. సిమ్మెంటు రోడ్డు పక్కగా పూలకుండీలు, నియాన్‌లైట్ల వెధ్యగ మెరుస్తున్నాయి. కారాగింది ముందు రామమే దిగాడు. అతని వెనుకగా కరుణ దిగింది. భుజాల నిండా కాశ్మీర్ షాల్ కప్పుకుంది

"హాయ్ మమ్మీ వచ్చేశావా ?" అంటూ పోర్టికోలోనే వాక యిరవై యేళ్ల అమ్మాయి కరుణను కౌగిలించుకుంది. ఆ అమ్మాయి చాలా అందంగా, హుందాగా వుంది. కళ్ళలో చిలిపితనం వుంది.

ఆమె వెనుకగా వుండే అపరిచిత వ్యక్తిని చూసి దూరంగా జరిగింది

"మా అమ్మాయి శైలజ—బియేస్సీ చదివింది," అంది రామునికి పరిచయం చేస్తూ నమస్కారం పెట్టింది శైలజ.

"మరి వారు—" తల్లి పరిచయం చెయ్యకపోవటంచూసి "రామంగారని. మనకు కావల్సిన వారు, ఆత్మీయులు.."

లోపలికి రండి—   అంది శైలజ
రామం దగ్గరగా వెడుతూ. కరుణ లోపలికి వెళ్ళిపోయింది. రామం సోఫాలో కూల బడ్డాడు. మరో క్షణంలో వేడి కాఫీ ట్రేతో తీసుకొచ్చి యిచ్చింది. అది తాగితే గాని రామం చైతన్యం పుంజుకోలేదు. కాఫీ త్రాగినంత సేపూ, అతని దగ్గర గానే కూర్చుంది శైలజ.

"చిన్నపుడు మీ అమ్మ కూడా నీలాగే వుండేదమ్మా—" అన్నాడు ఖాళీకప్పు ట్రేలో పెడుతూ, మెత్తగా నవ్వి

"అవునా అంకుల్— " అంది కళ్ళు పెద్దవి చేసి ఆశ్చర్యంగా కాస్సేపాగి—

"రండి మీకు గెస్టు రూము చూపిస్తాను" అంది.

రామం లేవబోయి తూలిపడితే నెమ్మదిగా పట్టుకుంది.

"బాప్‌రే ! యేమిటి అంకుల్ యింత జ్వరమా ! వొళ్ళు కాలిపోతోంది" అంటూ నెమ్మదిగా నడిపించింది.

బెడ్ మీద వాలిపోయిన రామంకు శైలజ డాక్టరుకు ట్రంకాల్ చెయ్యడం అలవోకగానే గుర్తుంది.

*    *    *

"యెన్నాళ్ళిలా యిక్కడ నేను" అన్నాడు రామం వారం రోజుల తర్వాత, కరుణతో. బెడ్ దగ్గరగా కుర్చీలో కూర్చుని కరుణ ఏపిల్ పండు

తప్పదు. ... ... ...
మందులు వున్నాయి

"యేం అప్పుడే కాళ్ళలో చక్రాలు తిరుగుతున్నాయా లేక మా ఆతిధ్యంలో యేమైనా లోపం కన్పించిందా ?"

"నా కాళ్ళలో చక్రాలు విరిగిపోయాయి. యింత ఆదరణ భరించలేకుండా వున్నాను" అన్నాడు నవ్వి. భవనంలో నౌకర్లు అందరూ అతని అడుగులకు మడుగులొత్తుతున్నారు.

"యేం చేద్దామనుకుంటున్నావో నువ్వే చెప్పు అంది నిష్టూరంగా."

"యిక్కడ్నుంచీ వెళ్ళిపోదామను కుంటున్నాను."

"యెక్కడికి—"

సమాధానం రాని ప్రశ్నే అది

"పోనీ ఒక సలహాయిస్తాను చేస్తావా?"

"చెప్పు—"

"నీ ఆరోగ్యం బాగా పాడయి పోయింది. యిక్కడ నుండి కదలిపోతే నీ ఆరోగ్యం చెడిపోతుంది గమ్యంలేని అన్వేషణలో నీకు నీవుగా శపించుకుని యిప్పటికే నష్టపోయావు యిక్కడికి, టౌనుకి పన్నెండు కిలోమీటర్ల దూరం. ఈ మధ్యలోనే మా మామగారు కట్టించిన అనాధ శరణాలయం వొకటి వుంది. సమాజం స్వీకరించని పిల్లలు అక్కడ పెరుగుతున్నారు. యింత కాలం అక్కడ వ్యవహారాలన్నీ నేనే చూస్తున్నాను. అక్కడే వుండు. అక్కడ మేనేజ్‌మెంటు

"ఫర్వాలేదు కూర్చోండి—" అంది సర్దుకొని.

"థేంక్సు—"అంటూకూర్చున్నాడు.

"యితన్నెక్కడో చూసాను—" అనుకుంది కరుణ మనస్సులో. ఎక్కడ? యెప్పుడు! మనస్సు రైలుకన్నా వేగంగా గతాన్ని వెతుక్కుంటూ బయల్దేరింది. ఆమె చేతిలో వున్న మాగజైను పుటలు గాలికి రెపరెప కొట్టుకుంటున్నాయి. గాలికి చెవులముందు రేగిన జుట్టును వెనక్కు తోసుకుందామె చేతితో.

"రామం" కరుణ పెదవులు అస్పష్టంగా కదిలాయి.

"సందేహం లేదు; అతను రామం! సుమారు ఇరవై సంవత్సరాలకు పైగా —తర్వాత మళ్లా ఈనాడు కరుణ అతని వైపు నిదానంగా చూసింది.

అతను సీటుమీద వెనుకకు వాలి కూర్చున్నాడు. విశాలమైన అతని కనులలో యేదో ఆరాటం, అలసట, నిర్లక్ష్యం దోబూచులాడుతున్నాయి.

యేమని? పలకరించాలి వివాహం చేసుకున్నాడా? జీవితంలో స్థిరపడ గలిగాడా? అతని గతం అంతా గుర్తుకు వచ్చి కరుణ మనస్సులో అనేక సమాధానాలు; దాని ప్రశ్నలు మొలకెత్తాయి. విధివః చితుడిలా జీవితంలో యేమీ పోగొట్టుకోలేదు కదా!

"యేమయ్యా యెవరు నీవు— యిందులోకి యెలాగ యెక్కావు. ఇది



ఫస్ట్‌క్లాస్‌ని తెలియదూ—" అన్న కండక్టరు గద్దింపుతో వర్తమానం లోకి వచ్చింది కరుణ

కరుణ మధ్యలో కలుగజేసుకుని చెప్పింది. డబ్బేమయినా కావాలంటే కడతానంది.

"అక్కర్లేదు మేడమ్—తర్వాత స్టేషనులో దిగిపోమనండి—" అంటూ హుందాగా వెళ్ళిపోయాడు కండక్టరు. మళ్లా కృతజ్ఞతాపూర్వకంగా చూసాడు ఆమెవంక రామం.

"నన్ను గుర్తుపట్టావా?" ఆనా లైటు స్విచ్ వేస్తూ అంది చిన్నగా నవ్వి.

కళ్ళు కొంచెంగా తెరుచుకున్నాయి. రెప రెప కొట్టుకున్నాయి.

"మీరు—మీరు—నువ్వు నువ్వు—నా—నా—కరుణవు కదూ—కరుణా బాగా వున్నావా ?—యిదేమిటి, ఆత్రంగానే అడిగాడు వయస్సుతో బాటు దబ్బపండు రంగు శరీరం, కొంచెం లావెక్కింది.తలలో అక్కడక్కడా నెరసిన తల వెంట్రుకలు కరుణ ముఖంమీద బొట్టు లేదు

కరుణ కళ్లలో కన్నీళ్లు తిరిగాయి.

"గత జన్మలో యెవరికో అన్యాయం చేసి ఈ జన్మలో నాకీ అవస్థ కల్పించాడు దేముడు" అంది, కళ్ళు తుడుచుకుంటూ

"పోనీ నువ్వయినా సుఖపడుతున్నావని సంతోషించాను—" మరి మాట్లాడలేకపోయాడు. దగ్గు విపరీతంగా ముంచుకొచ్చింది. అతని కళ్లు బాధతో చెమ్మగిల్లాయి.

రైలు వేగం తగ్గింది. రామం మళ్లా కూలబడ్డాడు. ఫ్లాస్కులో కాఫీ తీసి యిచ్చింది.అతను ఆత్రంగా తాగేశాడు.

"యెక్కడికి వెళుతున్నావు—"

"గమ్యం లేదు—"

"మరి అత్తయ్యగారు—"

"ఆమె పోయింది."

"మరి—" మరో ప్రశ్న అతని లోగానే అతను సమాధానం చెప్పాడు.

"యెందుకిలా జీవితం నాశనం చేసుకున్నావు—నువ్వు ప్రేమించిన వ్యక్తి నీకు కానంత మాత్రాన నీకు జీవితంలో యింకేం లేదా ?" కొంచెం కోపం వచ్చింది కరుణకు.

చిన్నతనంలో పెంచుకొని వేళ్ళు తన్నుకున్న వృక్షాన్ని, గుండెల్లో నుండి వేళ్లతో పెకలించి యింకో చోట నాటితే అది పెరుగుతుందంటావా ?

మరి మాట్లాడలేక పోయింది కరుణ.

"మరి అందుకని నీకు శిక్ష విధించుకుంటావా ?"

"లేదే! కలలు కనే కళ్ళున్నాయి కాబట్టి కలల బ్రతుకులో తీపిదనాన్ని పొందుతున్నాను."


రైలాగిపోయింది. స్టేషను వచ్చేసింది. డ్రైవరు వచ్చి సామాన్లు దించుతున్నాడు.

"ఆ సంచీగూడా తీసుకో—" అంది.

మురికి సంచీని, యజమానురాల్ని మార్చి మార్చి చూసాడు. "నేను దిగాల్సిన స్టేషను యిది కాదు" రాము వాదిస్తూ "దిగాల్సిన స్టేషను తెలియనపుడు యే స్టేషనులో దిగానా వొకటే—"

గార్డు విజిల్ ఊదాడు.

"ఊ దిగు—రైలు కదుల్తోంది—"



చేయి. కానీ నా కళ్ళముందు నుంచి దూరంగా మాత్రం వెళ్ళకు." అంది గాద్గదికంగా బ్రతిమాలే స్వరంతో. ట్రేలో వున్న ఏపిల్ పండు ముక్క చేతిలోకి తీసుకున్నాడు.

"సరే, నీ యిష్టం."

కరుణ ముఖం ఆనందంతో వికసించింది.

* * *

మధ్యాహ్నం రెండు గంటలయ్యింది.

సురేష్ కాలింగ్‌బెల్ నొక్కాడు. తలుపు తీసిన పనిమనిషి ఆనందంతో. "శైలజమ్మగారు లోపల వున్నారు — పిలుస్తా కూర్చోండి—" అని మేడ మీదకు పరిగెత్తుకు వెళ్ళింది. ఆ యింటికి కాబోయే అల్లుడని నౌకర్ల కందరికీ తెల్సు.

"శలవులకు నాన్నగారు రాత్రోజులై యింటికి వచ్చినా రావటానికి అయ్యగారికి యిప్పటికి దయ కలిగిందన్న మాట—" అంది శైలజ నవ్వుతూ వచ్చి. ఆమె ట్రేలో స్వీట్సు తీసుకొని యెదురుగా పెట్టుకుని కూర్చుంది. యింకోసారయితే సురేష్ యేదో జోక్ వేసేవాడే. కానీ యివాళ అతను మూడ్‌లో లేదు.

"మీ అమ్మగారు యింట్లోనే వున్నారా?"

"లేదు, అనాధ శరణాలయంకు వెళ్ళింది. యేం పిలిపించనా" అంది శైలజ కొంచెం హాస్యంగా.

"వొద్దులే అంత అర్జంటు పనేం లేదు అది సరేగానీ అతనెవరు? యెన్నాళ్లయింది వచ్చి?"

"అతనెవరబ్బా—" అంది సాలోచనగా శైలజ.

"అదే మీ అమ్మగారు తీసుకురాలేదా అతన్ని..."

"ఓ ఆయనా! సుమారు నెలవుతుందో యేమో! యేం—?"

సురేష్ తటపటాయించాడు ఆ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి.

"యేమిటి చెప్పు సురేష్" అంది శైలజ. ఆమె గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి.

"మీ అమ్మగారి పద్ధతేం బాగులేదు శైలూ. టౌన్లో అందరూ నాలుగు రకాలుగా అనుకుంటున్నారు" సురేష్ నెమ్మదిగా అన్నాడు.

శైలజ షాక్ తిన్నట్లుగా ఫీలయింది.

"యేమిటి నువ్వనేది—"

"మనమంతా హై సొసైటీకి చెందిన వారం. అందువలన యిలాటివి మన సొసైటీలో అవలీలగా పాకురుకు పోతాయి దానివలన ఎలాంటి పరిణామాలు వస్తాయో!

"అసలింతకీ యేం జరిగిందనీ,యేదో జ్వరంతో తీసుకుపోతున్న వ్యక్తిని తీసుకు వచ్చి ఆయనకో దారి కల్పించింది." అంది కోపంగా.

"కోప్పడకు డార్లింగ్—వాళ్ళిద్దరి వెనుక పెద్ద కథ వుందట—"

శైలజకు బుగ్గలు యెర్రబారి పోయాయి. కోపంతో ముక్కుపుటాలు అదురుతున్నాయి.

"సురేష్, మా అమ్మ అలాంటిది కాదు."

"కానీ శరణాలయంతో—"

"నా చిన్నతనంలో మా నాన్నగారు పోయినప్పట్నించీ, అమ్మ శరణాలయాన్ని కన్న బిడ్డలా చూసుకుంటూ సాకుతున్న సంగతి నీకు తెలుసుగా—"

"పోనీ వారి స్నేహం పవిత్రమైనదే అనుకుందాం. కానీ యువతల సమాజం కోసం—"

"సమాజం కన్నా గొప్పది వుంది. అది హృదయ ధర్మం. మా అమ్మ అదే పాటిస్తుంది. యెవ్వరికీ వెరవదు."

"పోనీ యిలాంటి అపవాదు వొకటి వచ్చిందనీ, మీ యింటికి కాబోయే అల్లుడు బాధపడుతున్నాడని చెప్పు." అన్నాడు కొంచెం కోపంగానే.

"ఛీ—ఛీ—నేను కూడా నమ్ముతున్నానని అనుకోదూ—"

"కానీ యువతల నా ప్రెస్టేజీ దెబ్బ తింటుంది."


"నువ్వు నమ్ముతున్నావా—"

తడబడ్డాడు సురేష్

"నిప్పులేందీ పొగరాదు కదా."

"మిణుగురు పురుగుల్ని చూసి అగ్ని అని భావించే వారు గూడా వున్నారు కదా!"

"మాటకు మాట సమాధానం యిస్తున్నావు కాబోయే భార్యవు కదా అని హెచ్చరించాలని వచ్చాను. యిలాగయితే బహుశా మన వివాహం కాదు." ఆఖరి అస్త్రం ప్రయోగించాడు సురేష్.




"కాకపోవటమే మంచిది. హృదయ సంస్కారంతో ఆలోచించని వ్యక్తుల బలహీనతల్ని నేను భరించలేను" అంది యెటో చూస్తూ. కాఫీ త్రాగకుండా వెళ్లి పోతున్న సురేష్‌ను వెనక్కు పిలవలేదు శైలజ.

ఆమెను ఆలోచన్ల కందిరీగలు చుట్టు ముట్టాయి. తల్లి వ్యక్తిత్వాన్ని బేరీజు వేసుకుంటున్నది. యెప్పటి నుంచో మోగుతున్న టెలిఫోన్ ఆమెకు అంతరాయం కలిగించింది. పట్నం నుండి డాక్టరుగారు ట్రంకాల్.

"రాముడున్నాడామ్మా—"

"యే రాముడు మామయ్యగారూ?" డాక్టరు చిన్నప్పట్నించీ బాగా తెలుసు.

"వాడేనమ్మా! మీ అమ్మ తీసుకొచ్చిన వాడు."

"లేరు డాక్టర్ శరణాలయంలో వున్నారు."

"మరి మీ అమ్మ—" శైలజ గతుక్కుమంది. డాక్టరు యేం చెబుతాడోనని బెంగ మనస్సు నావరించింది.

"అమ్మకూడా అక్కడే వుంది—"

"అలాగా"—అన్నారు సాలోచనగా డాక్టరు.

"యేమిటి. నాకు చెప్పండి మామయ్యా—"

"యేంలేదమ్మా. వాడు చాలా గొప్పవాడమ్మా—"

"యేం గొప్పతనం"

"మానవుల మేధస్సుకందని గొప్పతనం అతనిలో వుందమ్మా—జీవితంలో వొకే వ్యక్తిని ప్రేమించాడు. ఆమె వేరే పెళ్ళిచేసుకుని వెళ్ళిపోయినా జీవితాంతం

ఆమన ఆరాధిస్తున్నాడు నిర్మలమైన ప్రేమతో."

"మీకు ఆయన ప్రేమించిన వ్యక్తి తెలుసాండీ—" ఆత్రుతగా అడిగింది.

"తెలియదమ్మా. వాడి వ్యక్తిత్వం తెలుసు. కోటీశ్వరుని వొక్కగా నొక్క కూతురు. మేం యింటర్మీడియట్ చదువు తున్నపుడు ప్రేమించింది. ఆమె గొప్ప సౌందర్యవతి. కానీ వాడు గడ్డిపోచ కన్నా తేలిగ్గా తృణీకరించేశాడు. అలాంటి వాడికి బ్లడ్‌కాన్సర్ — తీవ్రంగా ప్రయత్నిస్తే—"

తర్వాత మాటలు విన్న శైలజకు కాళ్ళ క్రింద భూమి కంపించింది.

* * *

రైలు బయల్దేరడానికి సిద్ధంగా వుంది ఫస్ట్‌క్లాస్ కుపేలో రామం కళ్ళు మూసుకుని మెత్తని దిండు మీద ఆనుకుని కూర్చున్నాడు. తెల్లని పాట్న్లు బట్టలు మాసిన గెడ్డంతో అతని ముఖంలో వింత కాంతి కన్పిస్తున్నది.

ప్లాట్‌ఫారం అంతా హడావుడిగా వుంది. కరుణ కుపేలో సామాన్లు సర్దుతోంది. ఆమె మనస్సంతా ప్రఫుల్లమయి వుంది. ఆమె కళ్ళు తొలిఉషస్సులో మంచు ముత్యాలలో తడిచిన పారిజాతాల్లా వున్నాయి.

గత రెండు రోజులుగా జరుగుతున్న సంఘర్షణకు పరిష్కార మార్గం దొరికింది. గత రాత్రి శైలజ అన్న మాటలు ఎద ఎద కయిణ వ్యా ద యిం ల మార్మోగుతున్నాయి. కూతురి ప్రతిపాదన విని ఆమె నిర్విణ్ణురాలయింది.

"నువ్వేం మాట్లాడుతున్నావో నీకు గుర్తుందా. చిన్నప్పుడేవో అభిమానాలు పెంచుకున్నంతమాత్రాన—"కోపంతో కరుణ ఎర్రని పెదవులు వణికాయి. ముఖం అరుణిమ దాల్చింది.

"సమర్థం చేసుకోడానికి ప్రయత్నించమ్మా! నీకు చెప్పగలిగిన వయస్సు, అనుభవం రెండు లేవమ్మా నాకు— కానీ—కానీ—లోకవృత్తం బాగా తెలుసు—అర్థంలేని సెంటిమెంట్లు సాంప్రదాయాలు, కట్టుబాట్లు, సమాజం చేసే అపహాస్యాలు, వాటన్నిటిని ఛేధించాలన్న యువతరం ఆశయాలతో ముందడుగు వేయాలన్న తపనతో మేం ముందుకు నడుస్తున్నాం. యెలాంటి క్లిష్ట సమస్యనయినా ఆ దృక్పథంతోనే పరిష్కారం చేయాలని చూస్తున్నాం."

"మంచిదే. అలాగే చేయండి. వొద్దని యెవరరంటారు—కానీ—కానీ—"

"నువ్వేం మాట్లాడతావో నాకు తెలుసమ్మా. అన్నిటికన్నా మించింది మానవతా దృక్పథం. ఆ దృక్పథంతో ఆలోచించు. అంకుల్ మహోన్నతమైన వ్యక్తి. డాక్టరు మామయ్యగారు వారి గురించి చెబితే ఆశ్చర్యపోయాను. వారు జీవితమంతా నిస్వార్థంగానే ఆరాధించాటం అలాంటి వ్యక్తికి ఈనాడు బ్లడ్‌కాన్సర్.

యెన్నో సంవత్సరాలు బ్రతకదేమో. ఆయన జీవన యాత్రలో చల్లని ఆశ్రయం కావాలి. ఆయన్ని బ్రతికించు కోవడానికి విదేశాలకయినా తీసికెళ్ళ— నీకు తెలియకుండానే బొంబాయిలో నర్సింగ్‌హోమ్‌కు లెటరు, రిజర్వేషను డాక్టరు మామయ్యగారి చేత చేయించాను. కూతురుగా నా యీ వొక్క కోర్కె నూ తీర్చమ్మా— వొకరి జీవితం యింకొకరి జీవితానికి శాపం కాకూడదమ్మా—"

"శైలూ—" కరుణ పిచ్చిగా కూతుర్ని కౌగిలించుకుని యేడ్చేసింది. యే కూతురూ, యే తల్లీ కోరలేని కోరిక —శైలజ మహోన్నత ఆలోచనా దృక్పథం ముందు తను చాలా అల్పురాలిలా వుండిపోయింది. కరుణ ఆలోచనలు తెగిపోయాయి.

ప్లాస్టిక్ బ్యాగ్‌తో పళ్ళు, పుస్తకాలతో హడావుడిగా కుపేలోకివస్తూనే "మమ్మీ! పనివాళ్ళంతా బయట నిల్చున్నారు. వొకసారి పలకరించి వచ్చేయి," అంది. కరుణ బయటకు వెళ్ళింది. అర్ధ్రపూరిత నయనాల్తో రామం శైలజ వేపు చూస్తున్నాడు. అతని ముఖంలో తేజస్సు దీపం ఆరిపోయేముందు వెలిగే వింత తేజస్సులా వుంది.

"అంకుల్ మనం మాట్లాడుకున్నట్లు మమ్మీకి తెలియనివ్వద్దు. మీ ఆరోగ్యం జాగ్రత్త—" మరి మాట్లాడలేక పోయింది. ప్లాట్‌ఫారం మీద గార్డు విజిల్ వేసాడు. తటాలున అతని విశాలమైన నుదుటి మీద వంగి చిన్న ముద్దు పెట్టుకొని "విష్ యు హాపీ జర్నీ—" అంది శైలజ. కన్నీటిబొట్లు రెండు, అతని కుప్పించిన బుగ్గలమీద పడ్డాయి.

రైలు కదలబోతోంది. కరుణ లోపలికి వచ్చింది.

"మమ్మీ— అంకుల్ ఆరోగ్యం జాగ్రత్త. ఆయనకు నువ్వే జీవితం, వొక వరం అన్న నగ్న సత్యాన్ని తెలియజేయాలి" అంటూ కొత్త వెండి కుంకుమ భరిణలో కుంకుమ బొట్టు పెట్టి పండ్లబుట్ట అందించి దిగిపోయింది శైలజ, ఆనంద భాష్పాలు రాలుస్తూ—

రైలు కదిలింది. తెల్ల ధర్మవరం పట్టుచీరలో నీలం రంగు జరీపూలు కుట్టబడిన పట్టు రవికతో కరుణ మరీ అందంగా కన్పించింది రామంకు. కరుణ రామం దగ్గరగా కూర్చుంది.మనసులే మాట్లాడుకుంటున్నాయి. గాలికి అస్తవ్యస్తంగా యెగురుతున్న అతని జుత్తును సరిచేస్తూ నుదుటిమీద ముద్దు పెట్టుకుంది.

కిటికీ అవతల సాయంసంధ్య,అలసిపోయిన సూర్యుడు యెర్రబారి విశ్రాంతి కోసం పారిపోతున్నాడు. వాళ్ళ జీవన యాత్రను విజయవంతం చేయాలని రైలు వేగం పుంజుకుంది